జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 8-04-2025 పేజీ :-6



# సింగరేణి నీటిబిందువు జల సింధువు

## సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి

- భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక
- నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులు
- ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు
- ఎండకాలంలో సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రయత్నం
- రెండు కిలోమీటర్ల పరిధిలో సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు
- జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు ఊతం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు

**కొత్తగూడెం సింగరేణి , ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి :** పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి “సింగరేణి నీటిబింధువు - జల సింధువు” అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల



2లో



వివరాలు 2

# పోషకాల గని.. చెరకు..

- చెరుకు రసంతో ఆరోగ్య ప్రయోజనాలు
- ఎండ వేడిమిని తట్టుకోలేక చెరుకు రసం వైపు పరుగులు

కల్తీ లేకుండా స్వచ్ఛమైన పానీయాలలో కొబ్బరి బొండాం.. తరవాత రెండో స్థానం చెరకు రసానికి చెందుతుంది.వేసవికాలంలో ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది తీయని చెరుకు రసం..మండలంలో ఎక్కడ చూసినా చెరకు రసం స్టాల్స్ కనిపిస్తున్నాయి.చెరుకు రసం ఇష్టపడని వారు ఉండరనే చెప్పొచ్చు..పిల్లలు నుంచి పెద్దల వరకు అందరూ చెరుకు రసాన్ని ఇష్టంగా సేవిస్తారు.వేసవి నుంచి ఉపశమనాన్ని పొందడంతో పాటు ఆరోగ్యానికి కూడా చెరకు రసం ఎంతో మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

కొత్తగూడెం , ప్రజాజ్యోతి :



# ఈదురుగాలులతో కూడిన వర్షం

- ధాన్యం, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు పాట్లు
- ఉమ్మడి జిల్లాలో అక్కడక్కడా నేలరాలిన మామిడి కాయలు
- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు

ఇల్లెందు, ఏప్రిల్ 7 : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పొద్దంతా ఎండ తీవ్రతతో ఇబ్బందిపడిన ప్రజలు

5లో

# పట్టాభిషిక్తుడైన భద్రాద్రి రామయ్య

- రాజలాంఛనాలతో ప్రత్యేక పూజలు
- సామ్రాట్ కిరీటధారిగా దశరథ రాముడు
- వేడుకలకు హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జగదభిరాముడికి సోమవారం పట్టాభిషేక మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. సీతారాముల కల్యాణం మరుసటి రోజున పుష్యమి నక్షత్రం సందర్భంగా మిథిలా స్టేడియంలో రామయ్యకు పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 10 గంటలకు శంఖ, చక్ర, ధనుర్బాణాలు ధరించిన సీతాలక్ష్మణ సమేతుడైన రామయ్యను పల్లకీ సేవగా బయటికి తెచ్చారు. మేళతాళాలు, కోలాటం, భజంత్రీలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ సింహాసనంపై కొలువుదీర్చారు. వైదిక మంత్రాలతో వశిష్టుడు, వామనుడు, జాబాలి, కశ్యపుడు, కాత్యాయనుడు, గౌతముడు, విజయుడు, సుయజ్ఞుడును వేద పండితులు వరింప జేసుకున్నారు.

5లో

## ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

మామిళ్లగూడెం, ఏప్రిల్ 7 : ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తన భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కెనాల్ కింద పోయాయని, బావికి సంబంధించిన పరిహార సొమ్ము జమకాలేదని, వాటిని ఇప్పించాలని కోరారు. చింతకాని మండలం కొదుమూరుకు చెందిన తాళ్లూరి వెంగళరావు తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును నిర్మించాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందన్నారు. ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు 300లకు పైగా దరఖాస్తులు పంపిస్తే 151 అర్జీలకు మాత్రమే స్పందన వచ్చిందని సీపీవో, డీఆర్‌డీవో, మున్సిపల్, రెవెన్యూ, పంచాయితీరాజ్‌శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మశ్రీ, డీఆర్‌డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ పాల్గొన్నారు.



# పోషకాల గని.. చెరకు

నిజానికి చెరుకు రసం.. పంచదార. బెల్లం వీటన్నింటికి ముడి సరుకు చెరకు గడలే... కానీ పంచదార ఏరకంగా గాను ఆరోగ్యానికి మంచిది. కాదని.. ప్రత్యామ్నాయంగా బెల్లం వాడటం ఉత్తమమని పరిశోధనలు చెబుతున్నాయి. కానీ చెరుకు రసం మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. వే ఎండల తీవ్రతకు ఉష్ణోగ్రత పెరుగుతున్నాయి.దీంతో ప్రజల శీతల పానీయాల వైప %జీ% చూస్తున్నారు.వివి ధ పనుల నిమిత్తం బయటకెళ్లే వారికి ఈ ఎండలతో తిప్పలు తప్పడం లేదు.దీంతో వీరంతా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందటానికి చెరుకు రసం తీసుకోవడాని కి మొగ్గు చూపుతున్నారు. వేసవిలో దాహార్తి నుంచి ఉపశమనానికి ద్రవ పదార్థాలు ఎంతగానో ఉపయోగపడతాయి.మనకు లభ్యమయ్యే వాటిలో చెరుకు రసం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది.కావలసిన పోషకాలను అందిస్తుంది. ఎండాకాలంలో రోడ్డు మీద వెళ్తుంటే చెరుకు రసం స్టాల్స్ దర్శనమిస్తుంటాయి. తక్కువ ధరకు దొరికే చెరుకు రసం తాగేందుకు ప్రతి ఒక్కరు ఆసక్తి చూపుతుంటారు. వేసవిలో ఎక్కడ చూసినా జ్యూస్ సెంటర్లో.. చెరుకు రసాల స్టాల్స్ కనిపిస్తుంటాయి. చెరుకు రసం తాగడంతో అ నేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అల్లం..నిమ్మకాయ.. చెరుకు గడల మధ్యలో ఉంచి.. కొద్దిపాటి ఐస్ ముక్కలను వాటికి జోడించి ఒక గ్లాస్ చెరుకు రసంను తీసుకొని అలా గొంతులో దిగుతూ ఉంటే శరీరములోని వేడి అలా చల్లబడుతుంటే ఆఆనందం ఎన్నిలక్షలు ఇచ్చిన సరిపోదనే చెప్పొచ్చు.చెరుకు రసమును పూర్తిగా సహజంగానే స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వారు ఇవ్వడ ము, కావలసినంత చెరుకు రసం.. మన ఎదురుగానే ఎన్నో పోషకాలు.. విటమిన్లు ఉన్న దానిని గొంతులోకి వేసుకోగానే శరీరంలోని వేడిని తగ్గించడంతో ప్రజలు చెరుకు రసం వైపు పరుగులు లంకించుకుంటు న్నారు. రాత్రి చలితో. మధ్యాహ్నం ఎండ వేడి మితో ప్రజలు అల్లాడిపోతూ.. మధ్యాహ్నం సమయంలో ఎండ వేడిమికి ప్రజలు బ యటకు రావాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ఆయా వ్యక్తిగత పనుల నిమిత్తం బయటకు వచ్చిన ప్రజలకు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. దీంతో చిన్నపాటి చెట్టు నీడ ఉన్న ప్రాంతాలలో చెరకు రసం స్టాల్స్ దగ్గర చెరుకు రసంతో దాహం తీర్చుకోవడాని కి ప్రజలు గుమి గూడుతున్నారు.. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న.. చెరుకు రసం వైపు ఎండ వేడిని తట్టుకోలేని ప్రజలు పరుగులు తీస్తున్నారు.



**పోషణకు ఆసరాగా నిలుస్తున్న చెరుకు రసం..**

ఎన్నో రకాల శీతల పానీయాలు ఉన్నప్పటికీ ఎండాకాలంలో మాత్రం చెరుకు రసానికి ప్రత్యేకమైన స్థానం ఉందనే చెప్పాలి. కంటికి ఎదురుగా ఉన్న చెరుకు గడల నుండి యంత్రం ద్వారా ధనాన్ని తీసి.. తాజాగా రసాన్ని అందించడం.. అలాగే చెరుకు రసం లో పోషకాలతో పాటు విటమిన్లు అధికంగా ఉండడంతో ప్రజలు సైతం చెరుకు రసం పై మక్కువ చూపుతున్నారు.ఇంకా చెప్పాలంటే శరీరంలో వేడిగా ఉన్న సమయంలో మన పెద్దలు కాస్త బెల్లం ముక్కను నోట్లో వేసుకొని చప్పరించాలని.. శరీరంలోని వేడి కె ఎట్ల తీసుకున్న సమయంలో బెల్లం నీటిని తాగాలని చెబుతుంటారు. అలాంటి ఎన్నో పోషకాలు.. విటమిన్లు ఉన్న చెరుకు రసాన్ని సేవించేందుకు పిల్లలు.. పెద్దలతో పాటు వృద్ధులు..సైతం మక్కువ చూపుతున్నారు.చెరుకు రసం ధర కేవలం ఒక గ్లాసు 20 రూపాయలు ఉండటంతో దీంతో చెరుకు రసం స్టాల్స్ ను.. దుకాణాలను ఏ ర్పాటు చేసుకున్న వారి పోషణకు ఎంతో ఆసరాగా నిలుస్తుండటం మరో విశేషం.

# ‘ సింగరేణి నీటిబిందువు - జల సింధువు ”

జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు- జలసింధువు అనే నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు , సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు . సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగా చేపట్టాలని నిర్ణయించారు. అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు. పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు . కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.





# మతసామరస్యాన్ని పాటిస్తూ సోదర భావంతో మెలగాలి - అహ్మద్





**పాల్వంచ, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి :** మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలిసికట్టుగా, సుహృద్భావంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. సోమవారం ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ మహా పట్టాభిషేకం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. నేటి యువత కుల, మతాలకు అతీతంగా మతసామరస్యాన్ని పాటిస్తూ, సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి. అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకుంటూ, మతసామరస్యాన్ని చాటుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుందాం. ఈర్ష్యాద్వేషాలను వదిలిపెట్టి, ఐకమత్యంగా ముందుకు సాగుదాం" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఓం ప్రకాష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమం లో పినపాకఎమ్మెల్యే

▫ 13 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ఆళ్ళపల్లి.ఏప్రిల్7.ప్రజాజ్యోతి :** సోమవారం ఆళ్ళపల్లి మండలంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనలో రైపాడు పంచాయతి లో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆనంతోగు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపు జై బీమ్ జై సమ్మీదన్ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. 13 మంది లబ్ది దారులకు సీఎం సహాయ నిది సుమారు 415000/-రూపాయల చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య మాజి ఎంపీపీ లు పడిగ సమ్మయ్య పెండకట్ల పాపరావు కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ సీనియర్ నాయకులు ఎండీ అతహర్ బుర్ర వెంకన్న పాయం సత్యనారాయణ సునీత పర్వీన్ కరకపల్లి సుధాకర్ భరత్ రవి ఎస్ సి సెల్ అధ్యక్షులు సులకతాటి శ్రీను.పాయం సూరయ్య. కోనేటి వీరభద్రాచరి తదితరులు పాల్గొన్నారు

# దేశం సుభిక్షంగా ఉండాలి

▫ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ



**భద్రాచలం, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :** దేశం రామరాజ్యంలా సుభిక్షంగా ఉండాలని, అదే మన లక్ష్యమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని మిథిలా స్టేడియంలో శ్రీరామ మహా పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పట్టాభిషేక క్రతువు పూర్తయిన తర్వాత బయట మీడియాతో మాట్లాడారు. కుటుంబం, రాష్ట్రం, దేశంలో శాంతి వెల్లివిరియాలని, దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాల న్నారు. ఏ ఒక్కరికి హాని చేయకూడదని, వీలైతే తోటి వారికి సహాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# రామయ్య సేవలో రామ్ కో గ్రూప్

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :** గత 25 ఏళ్లుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు రామ్ కోసంస్థ తమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆది, సోమ వారాలు భద్రాచలంలో జరిగిన నవమి మహోత్సవాల్లో పది వేల మంది భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి రామయ్య సేవలో తరించామని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సంస్థ జనరల్ మేనేజర్ షణ్ముఖ రాజాహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్లు, డీలర్ చారుగుళ్ల బాలకృష్ణలు పాల్గొన్నారు.





# ఒలింపియాడ్ పరీక్షలో భద్రాచలం శ్రీ చైతన్య విజయభేరి

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :** జాతీయ స్థాయిలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఒలింపియాడ్ పరీక్ష లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ భద్రాచలం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో ప్రతిభ చూపి బహుమతులు గెలుపొందారనీ, 400 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా ఎటి ఎస్ బి 06,ఈటి ఎస్ ఓ19,బిటిఎస్ఓ18 యం ఎస్ఓ 27 ఎస్ టి ఎస్ ఓ 24 ఈఎస్ఓ- 21 ఎంఇటిఎస్ఓ 07 మొత్తం 112 మంది విద్యార్థులు గెలుపొందారని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా నేషనల్ లెవల్ పరీక్షల్లో సత్తా చూపటం ఒక శ్రీచైతన్య విద్యార్థుల వల్లే అవుతుందని, తమ విద్యార్థులు నేషల్ లెవల్ పరీక్షల్లో పాల్గొని తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణ , తల్లిదండ్రులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# గవర్నర్ ని సన్మానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :** శ్రీ సీతారామచంద్రస్వామి పట్టాభిషేకానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జిష్ణుదేవ్ వర్మ ను భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు భద్రాచలం రెడ్ క్రాస్ సేవలు గురించి గవర్నర్ కి వివరిస్తూ గిరిజన, పేద మారుమూల ప్రజల సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ శాఖ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరములో 1075 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి చూపు అందించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు గవర్నర్ రెడ్ క్రాస్ సభ్యులు అందిస్తున్న సేవలను అభినందించినారు.ఈ కార్యక్రమం లో వి. శ్రీనివాసరావు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, వై. సూర్యనారాయణ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్, జి.రాజారెడ్డి, ట్రెజరర్, గాలిబ్, జి.సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## మతసామరస్యాన్ని పాటిస్తూ సోదర భావంతో మెలగాలి

నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపకులు అహ్మద్

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి : మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలిసికట్టుగా, సుహృద్భావంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. సోమవారం ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామ మహా పట్టాభిషేకం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ "శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. నేటి యువత కుల, మతాలకు అతీతంగా మత సామరస్యాన్ని పాటిస్తూ, సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలి. అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకుంటూ, మతసామరస్యాన్ని చాటుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుందాం. ఈర్ష్యాద్వేషాలను వదిలిపెట్టి, ఐకమత్యంగా ముందుకు సాగుదాం" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఓం ప్రకాష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాంబమూర్తి యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు



ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి : మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల 12, 13 వార్డులలో కలిపి మడుగు సాంబమూర్తి యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా ఆదివారం జరిగిన శ్రీరామ నవమి వేడుకలు సైతం అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వేడుకలు నిర్వహించారు. ప్రతి శ్రీరామ నవమికి కొత్త జంటలతో విగ్రహాలను మడుగు సాంబమూర్తి ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీరామ నవమిని ఎంతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి - వెంకటలక్ష్మి దంపతులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, నాయకులు జాఫర్, ఖాజా గౌస్ మోహినుద్దీన్, వత్స వెంకన్న, శేఖర్, బొల్లి రాజు, పెద్దినేని హరినాథ్ బాబు, అజయ్, రాజేష్, వెంకటేష్, నందు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భద్రాచలం బస్టాండ్ వద్ద స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన స్థాపితమైన బీజేపీ పార్టీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక అని, గత నాలుగు దశాబ్దాలలో పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది అన్నారు. ప్రస్తుతం భారత రాజకీయ రంగంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, విశ్వాసం, అభివృద్ధి సుదీర్ఘ దృష్టి అనే నినాదంతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో మరింత శక్తివంతంగా నిలపాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిపాలనా విజయాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, మరియు పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములుగా చేయడం లక్ష్యంగా సమావేశాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, సి హచ్.వెంకన్న, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, శ్రీనివాస్, శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅహోబిల మఠం తరపున రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించిన డా. కృష్ణచైతన్య స్వామి.



ప్రజాజ్యోతి కల్చరల్ (ఏప్రిల్ 07 సోమవారం) : శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి వారి తరపున శ్రీమద్ అహోబిల మఠం 46వ పీఠాధిపతుల మంగళాశాసనములతో ఈరోజు భద్రాద్రి రాముని పట్టాభిషేక మహోత్సవం శుభసందర్భంగా శ్రీమాన్ డా.కృష్ణ చైతన్య స్వామివారు ఈరోజు శ్రీఅహోబిలమఠం తరపున ప్రత్యేక లాంచనాలతో సీతారాములకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య కళ్యాణం అంటేనే జగత్ కళ్యాణమని భగవంతుడే మనిషిగా అవతరించి ధర్మాన్ని ఆచరించి చూపిన నారాయణుడని త్రేతాయుగం నాడు ధర్మాన్ని ఆచరించి చూపిన మహాత్ముడు శ్రీరామ చంద్రుడని నరుడుగా సామాన్య జీవితాన్ని గడిపి లోకానికి మార్గనిర్దేశనం చేసిన అవతారం రామావతారమని అన్నారు. నాటినుండి నేటి వరకు రామకళ్యాణం అంటేనే ప్రతి ఇల్లు పరవశించి పులకించిపోతుందని అటువంటి మహత్తర కార్యక్రమంలో పీఠాధిపతుల వారి మంగళాశాసనములతో పట్టు వస్త్రాలను సమర్పించడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమం లో చైతన్య వారితో పాటు నృసింహ సేవా వాహిని బృందం తదితరులు పాల్గొన్నారు



## ముస్లింలకు రాజీవ్ యువ వికాసం పట్ల అవగాహన కల్పించాలి

మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పట్ల ముస్లింలకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకం కింద ముస్లింలకు రూ.840 కోట్లు కేటాయించటం జరిగిందని, గత ప్రభుత్వంలో కూడా పలుమార్లు ధరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హులకు రుణాలు అందలేదనే ఉద్దేశ్యం తో ముస్లింలు రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకోవటానికి ఆసక్తి చూపటంలేదన్నారు. దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీ సమీపిస్తుండటంతో జిల్లాల లోని మైనారిటీ సంక్షేమ అధికారులు తక్షణమే ఆయా నియోజకవర్గాల్లోని ముస్లిం మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువతకు అవగాన కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. లేని యెడల ప్రభుత్వ లక్ష్యం నెరవేరక నీరుగారే ప్రమాదం ఉందని అన్నారు.

## నూతన స్టీల్ ఎలక్ట్రికల్ షాప్ ను ప్రారంభించిన - ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి,ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి : మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు తోటకూరి జయంత్ కుమార్ నూతన స్టీల్, ఎలక్ట్రికల్ షాపును సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడి ఉండకుండా చిన్న వ్యాపారాల నుంచి పెద్ద వ్యాపారాల వరకు ప్రారంభించి వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యువకులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని, యువత స్వయం ఉపాధి ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధికై రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్డి నాయక్, ఇది గణేష్, పోషాలు, బండ్ల రజిని, బండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట భగీరధుడు మంత్రి తుమ్మల

**రెండు రాష్ట్రాల నీటిపారుదల ఉన్నతాధికారులతో మాట్లాడిన మంత్రి తుమ్మల**

**మంత్రి తుమ్మల ఆలోచనలతో ఏకీభవించిన గోదావరి రివర్ బోర్డు ఉన్నతాధికారులు**

**ఈ ఎటికీ నీటి నిల్వ చేసి వచ్చే ఏటీకి ప్రాజెక్టు పునర్నిర్మాణం చేసేలా ప్రణాళికలు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం ఏదైనా పని తలపెడితే దానికోసం ఆయన ఎవరితోనైనా, ఎలాగైనా మాట్లాడి ఒప్పించడంలో నేర్పరి అనే పేరు ఉండకనే ఉంది. అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు వరద దాటికి గురై కొట్టుకుపోవడంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయకట్టు రైతాంగం కూడా తీవ్ర ఒడిదుడుకులకు గురైంది. ఈ ప్రాంత రైతుల ఇబ్బందులు తెలిసిన నేతగా పెదవాగు ప్రాజెక్టుపై పూర్తి అవగాహన కలిగిన మంత్రి తుమ్మల రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం. వెంకటేశ్వరరావు , తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ జి. అనిల్ కుమార్ తో మాట్లాడారు. సోమవారం హైదరాబాద్ లో గోదావరి రివర్ బోర్డు చైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులతో పాటు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల సూచనలను, ఆలోచనలను పరిగణంలోకి తీసుకున్న రెండు రాష్ట్రాల అధికారులు, గోదావరి రివర్ బోర్డు అధికారులకు ప్రాజెక్టుపై సమస్యను సవివరంగా వివరించారు. స్పందించిన అధికారులు ఈ సంవత్సరం తాత్కాలిక మరమ్మతులు చేపట్టే నీటిని నిలువచేసి రైతులకు అందించాలని, వచ్చే ఏడాదిలోపు రెండు




రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించి నిధులపై అంచనాలు వేసి వాటాల వారీగా నిధులను జమా చేసి ప్రాజెక్టు పునర్నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. పెదవాగు ప్రాజెక్టుపై దృష్టి సారించి ఉన్నతాధికారులకు సమస్యపై స్పష్టంగా వివరించి పునర్నిర్మాణానికి కృషిచేసిన మంత్రి తుమ్మలకు ఇరు రాష్ట్రాల రైతంగం కృతజ్ఞతలు తెలుపారు. తుమ్మల నాగేశ్వరరావుకు అవకాశం వచ్చిన ప్రతిసారి రైతులకు శాశ్వతమైన పనులు చేసి పెడతారని స్వహతగా రైతైన ఆయన రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తారని ఈ ప్రాంత రైతులు తమ అభిప్రాయాలను వెల్లిబుచ్చుతున్నారు. ప్రాజెక్టు పునర్నిర్మాణానికి మంత్రి తుమ్మల ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రాడ్యుయేషన్ డే నిర్వహించిన ఆళ్ళపల్లి శాంతివిద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం

**ఆళ్ళపల్లి. ఏప్రిల్7.ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని శాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ముందస్తుగా విద్యార్థులు నృత్యా ప్రదర్శన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కరెస్పాండంట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆఫ్ ఖమ్మం డైసిస్ ఫాదర్ గోవా షౌరి హాజరై విద్యార్థులు చాలా చక్కగా యాక్టివిస్ ప్రోగ్రామ్స్ చేసినందుకు వారిని అభినందించారు. తదనంతరం మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నప్పటినుంచి యూకేజి, ఎల్కేజీ, నర్సరీ ఫస్ట్ క్లాస్, చదువుతూ పై తరగతులకు వెళ్లడం. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదవడం, చిన్న వయసులోనే విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం గౌరవించదగ్గ విషయమని వారన్నారు. చిన్నారులు చిన్నప్పటి నుంచే విద్యార్థులు




క్రమశిక్షణతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్య నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ కూరపాటి యాకోబు, డిఎస్ఎస్ హెచ్ఎం సిస్టర్ మహిత, సిస్టర్ మేరి శాంతాల్,దామరిసు, ఉపాధ్యాయులు సత్యం, శమీ, జ్యోతి, సహన, శిరోమణి, సింధు, వెన్నెల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో కూడిన వర్షం

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అయితే రైతులు కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం కొన్నిచోట్ల తడవగా.. మరికొన్నిచోట్ల టార్పాలిన్లు, బరకాలు కప్పి పంటను కాపాడుకునేందుకు నానా పాట్లు పడ్డారు. సత్తుపల్లి మండలంలో ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షంతో పక్వానికి వచ్చిన మామిడి కాయలు చాలాచోట్ల రాలిపడ్డాయి. అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం తడిసిపోయినట్లు తెలిసింది. ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. అశ్వారావుపేట మండలంలో అకాల వర్షం కురిసింది. ఆసుపాక, వినాయకపురం, మామిళ్ళవారిగూడెం తదితర గ్రామాల్లో వడగండ్లతో కూడిన వర్షం పడింది. ఆరబెట్టిన వేరుశనగ, పొగాకు బేళ్లు తడవకుండా రైతులు బరకాలు కప్పుకున్నారు. తడిసిన పొగాకు నాణ్యత కోల్పోవడంతో గిట్టుబాటు ధర పడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రామన్నగూడెం సమీపంలోని రోడ్డుపై చెట్టు పడిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది. దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. పలుచోట్ల పక్వానికి వచ్చిన మామిడి కాయలు రాలిపోయాయి. దీంతో రైతులకు కొంత మేర నష్టం వాటిల్లింది. వేంసూరు మండలంలో కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, వరి ధాన్యపు రాశులపై పట్టాలు కప్పుకున్నారు. పెనుబల్లి మండలంలో మొక్కజొన్న, ధాన్యపు రాశులపై రైతులు పట్టాలు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు.

# పట్టాభిషిక్తుడైన భద్రాద్రి రామయ్య

(మొదటి పేజీ తరువాయి)

పట్టాభిషేకం జరిగే ప్రధాన మండపానికి ముందు మూడు ఉప మండపాల్లో మూడు కలశాలను ఏర్పాటు చేశారు. ఒక మండపంలో సముద్ర, నదీ జలాలను ఆవాహన చేశారు. మరో కలశంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతోపాటు రామ పరివారాన్ని ఆవాహన చేశారు. మరో కలశంలో అష్టదిక్పాలకులను, పట్టాభిషేకానికి ఉపయోగించే వస్తువులతోపాటు ఆది దేవతలను ఆవాహన చేస్తూ చతుర్వేద హవన పురస్కృతంగా మండపత్రయ ఆరాధన నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామార్చన చేశారు.

### అటు రాజదండం, ఇటు రాజఖడ్గం

మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన బంగారు సింహాసనంపై స్వర్ణఛత్ర, స్వర్ణపాదుక, రాజదండ, రాజపట్ట, రాజముద్ర, వజ్ర కిరీటాలను స్వామివారికి ప్రదానం చేశారు. లక్ష్మీదేవిని ఆవాహన చేసిన రాజముద్రికను కుడి చేతి వేలికి తొడిగారు. ఆ తర్వాత పూర్తి రాజ లాంఛనాలతో సామ్రాట్ కిరీటాన్ని శ్రీరాముడికి అలంకరించారు. రామదాసు చేయించిన పచ్చల పతకాన్ని శ్రీరాముడికి, చింతాకు పతకం సీతాదేవికి, రామ మాడను లక్ష్మణుడికి అలంకరించారు. స్వర్ణఛత్రం నీడలో ఎడమ వైపు రాజఖడ్గం, కుడి వైపున రాజదండంతో శ్రీరాముడిని అలంకరించారు. తలపై సామ్రాట్ కిరీటంతో గరుత్మంతుడు, వైనేతుడులు అందించే చామరల సేవను ఆస్వాదిస్తూ భక్తులకు రామయ్య దర్శనం ఇచ్చారు. అనంతరం మండపత్రయంలో మంత్రించిన జలాలను శ్రీరాముడిపై ప్రోక్షణ చేస్తూ పట్టాభిషేకాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత సీతాలక్ష్మణ సమేత రామచంద్రమూర్తికి మంగళహారతి ఇచ్చారు. చివరగా ముత్యాల దండతో ఆంజనేయుడి పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

### పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్

పట్టాభిషేక వేడుకకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలుత ఆలయానికి వచ్చిన గవర్నర్‌కు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. ప్రదక్షిణ అనంతరం అంతరాలయంలో మూలమూర్తులను దర్శించుకోగా పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం గవర్నర్ పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్ పాల్గొన్నారు.

# వరిగడ్డి కట్టలు కట్టే మిషన్‌లో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు


ఖమ్మం రూరల్, ఏప్రిల్ 07 : ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళగూడెం గ్రామంలో వరిగడ్డి కట్టలు కట్టే మిషన్‌లో పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగూడెం గ్రామం శివారు కొత్తూరుకు చెందిన వీరన్న తన పొలంలో మిషన్‌తో వరి గడ్డిని కట్టలు కట్టిస్తున్నాడు. ఈ క్రమంలో గడ్డిని కట్టలు కట్టే మిషన్ జామ్ కావడంతో వీరన్న దానిని చేయితో క్లియర్ చేస్తున్న క్రమంలో చేయి ఒక్కసారిగా మిషన్‌లోకి వెళ్లి నుజ్జునుజ్జయింది. దీంతో సమీపంలో ఉన్న వారు చూసి వెంటనే వచ్చి వీరన్నను అతికష్టం మీద మిషన్ నుంచి తీసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.





# తప్పు ఎవరిది..?

**సరిగ్గా రెండు వారాల క్రితం భద్రాచలంలో జరిగిన సంఘటనతో అందరి మనసులను కలచి వేస్తున్న ప్రశ్నలు ఇవి. ఈ వ్యవస్థలో ఎన్నో లోటుబాట్లు ఉండొచ్చు.. కానీ అధికారిక యంత్రాంగం నిర్లక్ష్యం మాత్రం సమాజపు నమ్మకాన్ని శిథిలం చేస్తోంది. అని చెప్పడానికి ఈ సంఘటన ఓ ప్రత్యేక ఉదాహరణగా నిలుస్తుంది.**



**పొద్దంతా కష్టం చేస్తే ఓ ఆరు వందలు వస్తాయని.. దాంతో తమ కుటుంబాలను పోషించుకోవచ్చని నమ్మిన సాధారణ కార్మికులు. చెమటోర్చి పని చేయడమే తమకు గౌరవమని నమ్మిన శ్రమజీవులకి చివరికీ దక్కింది మృత్యువడే. అధికారుల నిర్లక్ష్యం, యజమాని అత్యాశ కలగలిపి ఆరు అంతస్తుల బిల్డింగు ఒక్కసారిగా కుప్పకూలి తమ ప్రాణాలను బలి చేస్తుందని తెలియక మృత్యు ఒడిలో నిద్రిస్తున్న ఆ శ్రమజీవులదా..?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి :**

మధ్యాహ్నం వేలాయితే మంచిగా నిద్రించి నెలవారి జీతాలు తీసుకుంటూ.. నిర్లక్ష్యపు నౌకరితోనే కొందరు అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు. అక్రమ కట్టడాలు జరుగుతున్నాయన్న.. నిబంధనలకు మించి బహుళ అంతస్తుల నిర్మిస్తున్నారన్న.. పిర్యాదులు అందిన తు.. తు.. మత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. బాధ్యాతయుతంగా విధులు నిర్వహించాల్సి ఉన్న విద్యా వంతులే .. ప్రత్యామ్నాయపు సంపాదన వైపు అడుగులు వేసిన కొందరు ప్రభుత్వ అధికారులదా..

సాయంత్రానికల్లా అక్రమ సంపాదన, వసూళ్లు కూడగట్టుకొని అత్యాశపు ముసుగులో సేవ విరాళాలు అంటూ కొందరు పోగుచేస్తున్నారు. వీరి వ్యవహార శైలి సమాజ సేవే నంటూ ప్రదర్శిస్తున్నారు. కాని ఎవ్వరికి అంతుచిక్కని విష హృదయాల కపటి వేషాల ముసుగులో తిరుగుతున్నారు. ఇలాంటి ధోరణితో ఉంటూ నిర్మాణం చేపట్టిన షేక్ మౌలానా అలియాస్ శ్రీపతి కుటుంబానిదా...?

కొంతకాలం క్రితం మతం మారిన మౌలానా అలియాస్ శ్రీపతి హిందూ ధార్మిక సేవలో తరిద్దామని సంకల్పించాడు. అందుకు అనుగుణంగా ఓ ట్రస్టు పేరిట వసూళ్లకు పాల్పడుతూ బహుళ అంతస్తుల మేడ కట్టేందుకు సిద్ధమయ్యాడు. కొన్నేళ్ల క్రిందట 30 ఏళ్ల ఓ బిల్డింగును కొనుగోలు చేసి దానిపై బహుళ అంతస్తులు నిర్మాణానికి సిద్ధమయ్యాడు. అప్పటికే సరైన నాణ్యత కొరవడి కేవలం 9 అంగుళాల పిల్లర్ తోనే నిర్మించిన ఆ బిల్డింగు.. శిథిల అవస్థ వైపు దర్శనమిస్తోంది. అయినా దానిపైనే నిబంధనలకు విరుద్ధంగా, అప్పటికే నిలుపలేని బరువుతో ఉన్నా దానిపై.. అత్యాశ కొరలతో విలయతాండవం చేస్తున్న మౌలానా అలియాస్ శ్రీపతి ఆరంతస్తుల మేడ కట్టెందుకు కార్యచరణ మొదలుపెట్టాడు.

ఆ బిల్డింగ్ నిర్మాణం ప్రమాద భరితంగా ఉందని గమనించిన అక్కడి సామాజిక కార్యకర్తలు కొందరు నిర్మాణ పనులను అడ్డుకున్న మౌలానా అలియాస్ శ్రీపతి కుటుంబీకులు అందరినీ నిలువరించారు. ప్రశ్నించేందుకు వచ్చిన సామాజిక కార్యకర్తలను పట్టుకొని బెదిరిస్తున్నారు, బలవంతం చేస్తున్నారు, బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అంటూ నిందలు మోపారు. ఎంతమంది అధికారులు వచ్చినా, నోటీసులు జారీ చేసిన.. సరే సార్ అంటూనే నంగనాచి వేషాలతో ముందుకు సాగారు. చివరిగా ఒకటి రెండు మూడు అంటూ నాణ్యత ప్రమాణాలు, అనుమతులు లేకుండా ఆరు అంతస్తుల మేడ నిర్మించి కుప్ప కూలే దాకా చేశారు. అమాయకపు 2 ప్రాణాలను బలికొన్నారు.

ఈ అంశం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ ,అధికారిక యంత్రాంగం పర్యవేక్షణలో ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి, తదితర రెస్క్యూ బృందాలు మూడు రోజులపాటు అహర్నిశలు శ్రమిస్తే ఆ మృతులని వెలికి తీయగలిగారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ ఉదాంతంపై అధికారులు ఏమేర చర్యలు తీసుకున్నారు అన్నదే ఇప్పుడు ప్రశ్న. ఈ పూర్తి సంఘటనలో అధికారులు ఎవరిపైన చర్యలు తీసుకునేందుకు సముచికంగా లేనట్టు తెలుస్తుంది. బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పది లక్షల రూపాయల నష్ట పరిహారం బిల్డింగ్ యజమాని వద్ద నుంచి ఇప్పించి చేతులు దులుపుకున్నారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఎంతో మంది అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. పరిపాలన విభాగానికి గ్రామ పంచాయతీ, మండల స్థాయి అధికారులతో పాటు దేవాదయ శాఖ ఈవోగా అధికారులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. కాని ఓ దౌర్భాగ్యుడు ఇంతటి నేరపూరితంగా ఆలోచిస్తూ అనుమతులు లేని కట్టడాలను నిర్మిస్తున్న ఏ ఒక్క అధికారి కఠినమైన చర్యలు తీసుకోలేదు. ఆరంతస్తుల మేడ ఒక గంట వ్యవధిలోనో, రాత్రికి రాత్రే నిర్మించింది కాదు. అయినా ఈ కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తూ కాలయాపన చేశారు. ఈ అధికారుల నిర్లక్ష్య వైఖరికి రెండు ప్రాణాలు బలయ్యాయి. ఇలాంటి అధికారులపై ఇప్పటి వరకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోక పోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ సంఘటన జరిగిన నాడు స్వయాన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. "ఎంత చెప్పినా వినలేదు. ఆ ఇంటి యజమాని వల్లే ఈ పరిస్థితి నెలకొంది. ఇప్పుడు మేమేంటో చూపిస్తాం" అంటూ ఘాటుగా స్పందించిన ఆ మాటలు చర్యలలో మాత్రం కార్యరూపం దాల్చలేదు. మొత్తంగా ఈ ఉదాంతంలో అసలు తప్పు ఎవరిది అనే ప్రశ్ననే ఇప్పుడు అందరి మదిని తొలచివేస్తుంది. ఒక్క భద్రాచలంలోని భవనమే కాదు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అనుమతులు లేనిన భవంతులు ఎన్నో దర్శనమిస్తున్నాయి. సాధారణ బిల్డింగ్ లను మినహాయిస్తే .. చెరువు, కుంటలను తొలగించి మరీ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నిర్మాణాలన్ని ప్రమాదభరితమైనవే అయినా చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు మీనమేశాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వీటిపైన పూర్తి దర్యాప్తు చేస్తే ఎన్నో ప్రమాదాలను ముందే అరికట్టవచ్చు.





